# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.03.08-2018.**

## <u>గంజాయిని అక్రమంగా కలిగి ఉన్న కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.383/2017 సెక్షన్ 8(సి) రెడ్ విత్ 20(బి) ఆఫ్ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్** కేసులో నిందితుడైన విజయవాడ, పాయకాపురం, శాతీనగర్‌కు చెందిన షేక్ యాకోబ్ షరీఫ్(23) (క్రైమ్ సస్పెక్ట్)కు ది.03.08.2018న మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు రెండు సవంత్సరాలు జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమాన విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, వాంబే కాలనీ, డిస్నీ లాండ్ సమీపంలో పై నిందితుడు ది.13.09.2017వ తేది సాయంత్రం 5 గంటల సమయంలో నున్న పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.వి.శివ ప్రసాద్ గారికి, నున్న పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ సస్పెక్ట్‌గా ఉన్న షేక్ యాకోబ్ షరీఫ్ గంజాయిని కలిగి ఉన్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు ఎస్.ఐ గారు వారి సిబ్బందితో దాడిచేయగా చట్ట వ్యతిరేఖంగా పై నిందితుడు గంజాయిని అమ్మటకు ప్రయత్నిస్తుండగా అతని వద్దనుండి 1200 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి నున్న పోలీస్‌స్టేషన్‌కు తీసుకుని వెళ్ళి అతనిపై నున్న పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.వి.శివ ప్రసాద్ గారు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, పాయకాపురం, శాతీనగర్‌కు చెందిన షేక్ యాకోబ్ షరీఫ్(23)పై కేసు నిరూపించ బడటంతో, మెట్రో పాలిటన్ సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ సుబ్రమణ్యం గారు, ఈ రోజు అనగా ది.03.08.2018న నిందితునకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి సుశీలా గోపాల్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, తొమ్మిది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---